# పుట్టిల్లు

పెద్దకథ

— కె. వరలక్ష్మి



> డబ్బు చాలా విషయాలను సాధిస్తుంది. కానీ డబ్బుతో అందరినీ కొనవచ్చుననీ, అన్నిటినీ సాధించవచ్చునీ అనుకుంటే, అది దురహంకారమే అవుతుంది. తరతరాలుగా ఎన్నో ఇతిహాసాలు ఈ జీవితసత్యాన్ని ఉద్బోధిస్తున్నా సామాజిక వ్యవస్థ యిస్తున్న ఆసరాతో దురహంకారులు ఎప్పటికప్పుడు పేదవారిని అణగద్రొక్కాలనే చూస్తున్నారు. వాళ్లకు గుణపాఠం నేర్పేవారు—నేర్పుతూనే వున్నారు!

ఇంచుమించు ఇరవై ఏళ్ల తర్వాత సామర్ల కోట రైల్వేస్టేషన్లో దిగి తడబడుతున్న అడుగులతో స్టేషన్‌బైటికి నడిచింది మిథిల.

ఆ ఉత్తరం వచ్చినప్పటినుంచీ ఆమె మనసును ఆవరించుకున్న సంభ్రమం ఇంకా అలాగే కొనసాగుతోంది.

ఎన్నో ఏళ్లతర్వాత తను చూడబోతూన్న తను అమితంగా ప్రేమించిన పరిసరాలు ఆమె హృదయంలో నిండిపోయాయి. ఇక ఈ జన్మకి సాధ్యంకాదు అనుకున్న ఈ ప్రయాణం అనుకోకుండా ఇప్పుడిలా సమకూరడం 'కలకాదు నిజమే' అని నమ్మలేకపోతోంది.

రైలుదిగిన అందరూ ఇంచుమించు వెళ్లిపోయారు: స్టేషను బైట మిథిల మాత్రమే మిగిలిపోయింది. రెండు జతల బట్టలు మాత్రమే ఉన్న ఎయిర్‌బేగ్ ఎంతో బరువున్నట్టు చేతులు మార్చుకుంటూ 'ఏం చెయ్యడమా?' అని ఆలోచిస్తోంది. అన్నయ్య రమ్మని వ్రాయగానే ఇలా బయలుదేరి వచ్చెయ్యడం తన మూర్ఖత్వమేమో అనుకుంటోంది.

అంతవరకూ తెల్లని మారుతీకారుకి ఆనుకుని సిగరెట్టు కాలుస్తున్న డ్రైవరు సిగరెట్టు దూరంగా విసిరేసి ఆమె దగ్గరకి వచ్చాడు.

"మిథిలమ్మగారు మీరేనాండి?"

"ఆ... అవును"

"రాఘవరాజుబాబుగారు కారు పంపించేరండి"

ఆమె హృదయం ఎగసిపడింది.

కలిమి తాలూకు చిహ్నాల్ని మరచిపోయి ఇరవయ్యేళ్లయ్యింది. మెత్తని సీట్లో చేరబడి కళ్లుమూసుకుంది.

దాహంతో గొంతు పిడచకట్టినట్లుంది. ఆపమని కొంచెం నీళ్లు తాగితేనో...

ఏమనుకుంటాడో ఈ డ్రైవరు.

కళ్లు విప్పి చూసింది.

ఆ సరికే కారు సామర్లకోట దాటి పెద్దాపురం చేరుకుంటోంది. ఇదివరకు ఈ రెండూళ్లకూ మధ్య పొలాలుండేవి. ఇప్పుడు ఇంచుమించు రెండూళ్లూ కలిసిపోయాయి. కాలేజ్ విడిచిపెట్టినట్టున్నారు. గుంపులు గుంపులుగా అమ్మాయిలూ, అబ్బాయిలూ బైటికి వస్తున్నారు. నవ్వులు, నవ్వులు... ఒకటే నవ్వులు... ఎగసిపడే యవ్వన ప్రాదుర్భవంలో రంగుల్లో కనిపిస్తుందీ ప్రపంచం.

భౌతికదృశ్యాల్ని వదిలి మిథిల హృదయం గతంలోకి పరుగులుతీసింది.

ఊరి పెద్ద రాఘవరాజుగారి ముద్దులకూతురు మిథిల. ఆమెకన్నా ముందుపుట్టిన కొడుకుమీదకన్నా ముమ్మూర్తులా తల్లిరూపాన్ని పుణికి పుచ్చుకున్న అపర సరస్వతీదేవి లాంటి కూతురుమీదే ఆయన పంచప్రాణాలు ఉండేవి. అప్పట్లో ప్రతి సంవత్సరం జరిగే పరీక్షల్లో గట్టెక్కలేక ఫోర్తుఫారంతో ఆగిపోయాడు రామరాజు. స్కూలుఫైనల్ ఫస్ట్‌క్లాసులో పాసైనకూతుర్ని చదువుకోసం పట్నం పంపించడానికి సంశయించి కూతురి చదువు ఆపించేసారు రాఘవరాజుగారు. అప్పటికే కూతురు మనసు పారేసుకుందనే విషయం ఆయనకు తెలీదు. తండ్రి తనమాట కాదనడనే ధీమాతో బి.ఇడి. పాసై కొత్తగా తమస్కూలుకి టీచర్‌గా వచ్చిన ప్రసాద్‌తో మనసిచ్చి పుచ్చుకుంది మిథిల. ఒక్కసారిగా ఇంట్లోవాళ్లని ఆశ్చర్యపరచే ఘనకార్యం చేస్తున్నాననుకుని, అతనితో దండలు మార్చుకుని, అతని చిటికెనవేలు పట్టుకుని ఇంట్లో అడుగుపెట్టింది.

అలాంటి సంఘటనని ఏమాత్రం ఊహించని రాఘవరాజుగారు కోపంతో వణికిపోయారు. నవ్వుతూ లోపలికి అడుగుపెట్టిన ఆమె కంటికీమంటికీ ఏకధారగా కన్నీరు కురిపిస్తూ గుమ్మందాటేలా చేశారు. ఆమె ముఖాన్నే ఆ ఇంటి తలుపులు మూయబడ్డాయి. తెల్లవారేలోగా ఆ జంట ఊరిని విడిచిపెట్టకపోతే తెల్లవారేసరికి వాళ్లిద్దరి శవాలూ ఏలేరులో కొట్టుకెళ్తూఉంటాయని రాఘవ రాజుగారి మనసులు తెచ్చిన కబురుతో ప్రసాద్ అప్పటికప్పుడు భార్యను తీసుకొని అతని స్నేహితుడొకాయన ఉద్యోగం చేస్తున్న బరంపురం చేరుకున్నాడు. అతని కులంమీద ఎస్.సి అనే ముద్ర ఉండడంతో తొందర్లోనే ఉద్యోగం దొరికింది. అంతవరకూ ఆ స్నేహితుడి కుటుంబమే ఆదుకుంది తమని.

ఆనాటికీనాడు ఇదిగో మళ్లీ ఇలా వాళ్లంతట వాళ్లే పిలిచి రప్పించుకొంటున్నారు. మధ్యలో తండ్రి మరణవార్త గాలికబురులా తెలిసింది. తండ్రిని అమితంగా ప్రేమించిన మిథిల కళ్లు పత్తికాయలయ్యేలా విలపించింది కొన్నాళ్లు. కాలం మాన్పలేని గాయాలుంటాయా?

గత స్మృతుల్లోంచి తేరుకునేసరికి కారు ఏదో వంతెనని దాటుతోంది. వంగి క్రిందపారుతోన్న ఏటినీళ్లని చూసింది. లేతఎరుపురంగులో గలగల పారుతున్న ఆ ఏటి నీళ్లామెని పలకరించాయి. ఎడంపక్క దూరంగా నగం కూలిపోయిన పాతవంతెన.

ఏలేరు మీద కొత్తగా కట్టిన వంతెన కాబోలు ఇది! ఒక్కసారి ఆ ఏటి నీళ్లని స్పర్శించాలనిపించింది.




తమఇంటి పెరటిగోడకి పదిగజాల అవతల ప్రవహించే ఏలేరు, వర్షాకాలంలో పెరటిగోడను ఒరుసుకొని పారేది. ఆ వరదనీళ్లలో కొట్టుకొచ్చిన పాములు కొన్ని తమ పెరటి గోడపైకి ఎగబ్రాకేవి. చిన్నతనంలో, రాత్రంతా వరదనీటికి కాపలాకాసే పాలేర్లతోబాటు తను, రాజన్నయ్య, అత్తయ్యపిల్లలూ తెల్లవార్లూ కూర్చునేవారు. పాలేరు వెంకడు పామరభాషలో పాడేపదాలు వినసొంపుగా ఉండేవి. అలా వింటూ వింటూ తెల్లవారుఝామున ఎప్పుడో నిద్రలోకి జారుకునేవారు. ఆ వరద ఉరవడి ఎప్పుడూ ఒక్కరాత్రికి మించి ఉండేదికాదు. తెల్లవారి పొద్దున్నే బామ్మ చిక్కని ఎర్రని ఏటినీటిలో పసుపు పూసిన కొబ్బరికాయలూ, పసుపూకుంకం, చిల్లరడబ్బులూ వదిలిపెట్టేవారు. పిల్లల్ని గట్టుమీద నిలబెట్టి ఏటికి దండాలు పెట్టించేవారు. ఏరుతెచ్చిన కొత్తమన్ను పొలాలకి బలాన్నిస్తుందని పెద్దవాళ్లు చెప్పుకునేవారు.

కారు .జి.టి రోడ్డునుంచి మలుపు తిరిగింది.

కనుచూపుమేరలో కనిపిస్తున్న కొండల్ని ఆప్యాయంగా చూసింది మిధిల. ఆ కొండల మీదినుంచి వస్తూన్న కమ్మనిగాలి ఆమె చెంపల్ని తాకి వెళ్లింది.

ఊరిమధ్య గుట్టమీది వేణుగోపాలస్వామి గుర్తొచ్చి మనసులోనే చేతులు జోడించింది.

కారు ఊరిని సమీపించడంచూసి గాంధీబొమ్మ కోసం వెతికాయామె కళ్లు.

"ఇదిగో చూడూ... ఇక్కడ, ఊరి మొదట్లో గాంధీ విగ్రహం ఉండాలి కదూ?" ఏదీ అది అని అడక్కుండానే గొంతులో ప్రశ్నార్థకాన్ని ధ్వనింపజేసింది.

"ఏం గాంధీ బొమ్మండీ..." అంటూ గుర్తుచేసుకోడానికన్నట్టు కారుని కొంచెం స్లో చేసాడు. "ఓహో అదా. అదిక్కడెక్కడుండీ... ఊరికి మధ్యలో ఉండేది. అయినా, అదిప్పుడు లేదులెండి"

"ఏం ఏమయ్యింది?" ఆత్రుతగా అడిగింది. అంత మంచిసిమెంటు పోతవిగ్రహం ఇక ఏసెంటర్లోనూ లేదని, గాంధీ పోలికలు మూసపోసినట్లు ఆ బొమ్మలో అమిరాయని చెప్పుకునేవారు.

"రోడ్డు వెడల్పు చెయ్యాలని ఆ బొమ్మను అక్కణ్నుంచి పీకేసారు." ఆమె మనసు చిన్నబోయినట్లయింది. ప్రతిసంవత్సరం స్వాతంత్ర్యదినోత్సవం నాడు, గాంధీ పుట్టినరోజునాడూ తండ్రితోవెళ్లి పూలదండ వేసివచ్చేది.

ఊరు చాలా పెరిగింది. రోడ్డుకి ఇరువైపులా బారులు తీరిన షాపింగ్ కాంప్లెక్స్ అప్పుడులేవు. దుకాణాలన్నిటి నుంచీ టేపురికార్డర్ల సంగీతం రణగొణధ్వని చేస్తోంది.

ఒకాయనెవరో ఎర్రపంచె కట్టుకుని, రిక్షాలో పూజాసామగ్రి పెట్టుకుని, పక్కనే సన్నాయి వాయిద్యం కేసెట్ ఫుల్‌సౌండులో ఆన్‌చేసుకుని, గుడికి కాబోలు తరలి వెళ్తున్నాడు.

కారు మలుపు తిరిగింది.

చిరపరిచితమైన ఆ వీధిని చూడగానే మిధిల హృదయం ఆనందతరంగితమయ్యింది. ప్రాణప్రదంగా ప్రేమించేభర్త, పిల్లలు ఉన్న తన చక్కని సంసారంలో అప్పుడప్పుడు తనగుండెను వెలితిచేసి, ఏదో దిగులుతో నిండిపోయేలా చేసేదేమిటో ఆమెకిప్పుడు అర్థమయ్యింది. ఆఇంటిని, ఆపరిసరాలను తాను ఎంతగానో ప్రేమించింది. ఎన్నిమారినా ఈవీధి మారలేదు. వీధిఅంచున కన్పిస్తున్న తమ ఇంటిగేటు మారలేదు. గేటునుంచి పదిబారల దూరంలో రాజసంతో నిలబడిన చలువపెంకుల మండువాలోగిలి మారలేదు. కుడిచేతి పక్కనున్న గిలకలబావి మారలేదు. ఎడంచేతిపక్క గోడమూలనున్న పెద్ద వేపచెట్టు కొమ్మలను మరింత విస్తరించుకొని గర్వంతో చూస్తోంది.

కారు గేట్లోంచి ముందుకుపోయి ఆగింది.

ఆనందమో మరేదో అంతుతెలియని భావంతో పగిలిపోయేటట్లున్న గుండెను చిక్కబట్టుకొని కారు దిగింది మిధిల.

తన బాల్యంలోని మధురస్మృతులన్నిటినీ మూటకట్టుకున్న ఆమట్టిమీద అడుగుపెట్టి పులకించింది మిధిల. నాలుగైదెకరాల కాంపౌండులో కట్టబడిన, తనకెంతో ప్రియమైన ఆ ఎత్తరుగుల ఇంటిని కళ్లనిండుకూ చూసుకుంది.

ఆ కుడిపక్క అరుగుమీద పొడుగుచేతుల మడత కుర్చీలో కూర్చుని, మృదుగంభీరస్వరంతో తనతండ్రి ఇంకా ఊళ్లోని జనానికి తీర్పు చెపుతున్నట్టే ఉంది.

ఆ ఎడంప్రక్క అరుగుమీద కరణంతాత జారిపోయే కళ్లజోడుని ముక్కుమీదికి లాక్కుంటూ లెక్కలతో కుస్తీ పడుతున్నట్లేఉంది.

వేపచెట్టు కింద ఎడ్లబళ్లకి బదులు నాలుగు ట్రాక్టర్లు విశ్రాంతి తీసుకుంటున్నాయి. వేపచెట్టుకవతల పశువుల కొట్టంలో మరో నల్లకారు తొంగిచూస్తోంది. అదిప్పుడు కార్ల గేరేజి కాబోలు.

ఈలోగా సింహద్వారానికున్న పెద్దపెద్ద పూలతెరని ఒత్తిగించుకొని నాలుగైదు ముఖాలు తొంగిచూసి పక్కకి తప్పుకున్నాయి.

అయినా మిధిల మనసు చిన్నబోలేదు. ఆ ప్రాణం

ఉన్న మనుమలకన్నా ఊనేరు లేని ఇల్లే తనకి ఆత్మీయంగా అన్పిస్తోంది.

అంతలో జుట్టు ముడివేసుకుంటూ పరుగెత్తినట్టే మెట్లుదిగి వచ్చింది బాగి "సిన్నమ్మగోరూ" అంటూ దానిముఖం నవ్వుతున్నా కళ్లుమాత్రం వర్షిస్తున్నాయి. మిధిల చేతిలోని బేగ్‌ను అందుకుంటూ "బాగున్నారా సిన్నమ్మా" అంది బాగమ్మ. జవాబుకు ఆశించకుండానే "రండి"అంటూ ఇంట్లోకి దారితీసింది.

బాగమ్మవెనక—ముందు చావడిదాటి మండువాలోకి అడుగు పెట్టింది మిధిల.

ఇంట్లో కలిమితాలూకు అధునాతనకాంతులు కొట్టొచ్చే నట్టు కన్పిస్తున్నాయి. ఆ ఇంట్లో గదులన్నిటి నుంచీ మండువాలోకే దారిఉంటుంది. గదులన్నిటి గుమ్మాలకు పట్టుతెరలు వేలాడుతున్నాయి. ఫ్యూఫోం సోఫాలో కూర్చుని కాఫీ తాగుతున్న రామరాజు కప్పు స్టూలుమీద పెట్టి "రాచెల్లెమ్మా" అన్నాడు.

అతని పక్కనే కూర్చుని కాఫీ తాగుతున్న ఆవిడ, కళ్లద్దాల పైనుంచి పరిశీలనగాచూసి, కాస్సేపటికి పెదవి కదిలీకదలనట్టు చిన్నగా నవ్వింది.

ఎక్కడికో ప్రయాణం కాబోలు జానెడువెడల్పు జరీబోర్డరున్న పట్టుచీర కట్టుకుని, ఒళ్లంతా నగలు పెట్టుకుని ముస్తాబయ్యింది. "రా మిధిలా! అలా నిలబడిపోయావేం, ఈవిడే మీ వదిన. అన్నపూర్ణా! తనే మిధిల" అంటూ పరిచయాలు ముగించాడు రామరాజు.

"కాఫీతాగి రెస్టుతీసుకో మేం ఎమ్మెల్యే ఇంట్లో పెళ్లికి వెళ్తున్నాం. వచ్చేసరికి ఆలస్యంకావచ్చు. భోంచేసి పడుకో, రేపు మాట్లాడుకుందాం. ఇకలే అన్నపూర్ణా!" అంటూ బైటికి నడిచాడు రామరాజు. అతనివెనకే వెళ్తున్న తన వదినగారి వైభవాన్ని గమనిస్తూ ఉండిపోయింది మిధిల.

ప్రసాద్‌ని పెళ్లాడకుండా ఉండిఉంటే బహుశా తను కూడా పట్టుచీరలు, బంగారునగలే ఆడదానికి జీవిత పరమావధి అని నమ్మిఉండేది—కాని, ఈ ప్రపంచంలో అన్నార్తులు, బాధాసర్పదష్టులు ఎందరున్నారో తెలిసిఉండేది కాదు. మండువాలోకి నడిచింది.

మండువా పైకప్పులోని ఖాళీప్రదేశాన్నిప్పుడు అద్దాలతో కప్పేశారు. ఆ మండువాలో నిలబడి రామరాజూ, తనూ నన్నగా మొదలయ్యే వర్షపుతుంపరలని నోటితో అందుకోవడం గుర్తుకొచ్చింది. వర్షంపెరిగి పెద్దదయ్యే కొద్దీ దూరంగా పరుగులెత్తేవారు.

వేసవి కాలపు వెన్నెలరాత్రులు ఈఖాళీలోవేసిన మంచంమీద బామ్మపక్కన పడుకుని, మబ్బుల్తో పందెంవేసుకుని పరుగులెత్తే చందమామని చూస్తూ రాజకుమారుల కథలెన్నో వింది.

"రండమ్మా" అన్న బాగమ్మ పిలుపుతో ఈలోకంలోకి వచ్చి ఎడంచేతివైపు మొదటి గదిలోకి నడిచింది. అది తన తండ్రిగది. ఆ పాతకాలపు పందిరిపట్టిమంచం అలాగేఉంది. ఆయన బీరువా, వ్రాసుకొనే టేబుల్, గదిలోని కుర్చీలు ఒక్కొక్కదాన్నే చేతితో స్పర్శించింది.

చిన్నతనంలోనే తల్లిని పోగొట్టుకున్న తమను తల్లీ తండ్రీ తనేఅయి పెంచిన ఆయన స్మృతులు గుండె అట్టడుగు పొరల్లోనుంచి బైటికి తీసుకువచ్చాయి. ఆమంచంమీద అలా మేనువాల్చి కళ్లుమూసుకుంది మిధిల. ఆ కళ్లల్లో నుంచి జాలువారుతున్న కన్నీళ్లను తలగడ లోలోపల ఇముడ్చుకుంటోంది.

"సిన్నమ్మా, కొంచెం టిఫిను తినండి, తర్వాత తానం చేద్దురుగాని" వెండిపళ్లెంలో ఉప్మా బూందీ, అరటిపళ్లు పెట్టుకుని, మరోచేత్తో నీళ్లగ్లాసుతెచ్చి బల్లమీద పెట్టింది బాగమ్మ.

చొరవగా పక్కలోకూర్చుని చెంపలువుణికి మెటికలు విరుచుకుంటూ "బంగారుతల్లీ! బాబయ్యగారి మనసు ఎంత కష్టపెట్టేరమ్మా! ఆ బాబు మొదట్లో మీ మీద కోపగించుకున్నా రాత్రాను మిమ్మల్నిసూడాలని ఎంతో కొట్టుకులాడీవోరు. మీరెక్కడున్నారో తెల్వదాయె. పోయే ముందంతా మిమ్మల్నే తలుసుకునీవోరు."

కళ్లు తుడుచుకుంది బాగమ్మ.

తనెక్కడుందో తెలియకపోతే ఇప్పుడీ ఉత్తరం ఎలా వ్రాసాడు అన్నయ్య? అంటే... అతనికితెలిసే...

"పిల్లలెందరమ్మా"

"ఇద్దరు, బాగమ్మా"

"తీసుకురాకపోయినారామ్మా!"

"లేదు, అన్నయ్య నన్నుమాత్రమే రమ్మని వ్రాసాడు. ఉత్తరంలో పిల్లల ప్రసక్తితేలేదు. అందుకే..."

"అయితేఏమ్మా ఇది మీరు పుట్టిపెరిగినఇల్లు. అయనగోరు రాయకపోతే ఏమవుద్ది? మీరు రావాలంతే"

ఎంత తేలికగా చెప్తోంది! మనసును నొప్పించే కొన్ని విషయాలుంటాయని తెలీని జీవితం బాగమ్మది. యజమానులకి తలవంచి చెప్పినట్లల్లా చేసుకుపోవడంలోనే ఆమె సుఖపడుతోంది. మిధిల చిన్నతనంనుంచీ బాగమ్మ ఈ ఇంట్లోనే ఉంది. మిధిల స్నానం, పానం అన్నీ బాగమ్మే చూసేది. అందుకే మిధిలంటే అంత ఇష్టం.

"టిపిను తినండి తల్లీ, సల్లారిపోతాంది"

"వద్దులే బాగమ్మా రాత్రికి ఏకంగా భోజనం చేస్తాను. ఇప్పుడేకదా కాఫీతాగాను!"

"అయ్యో అదేంటితల్లీ! ఎప్పుడనంగా ఎంగిలిపడ్డారో ఏమో, రెండు అరటిపళ్లైనా తినండి" అంటూ వలిచి బలవంతంగా మిధిలచేత తినిపించింది బాగమ్మ.

మిధిలకి ఆకలి లేకపోలేదు. కానీ, ఏదో 'ఇది' అని చెప్పలేని భావాలతో ఆమె కడుపు నిండిపోయినట్లయ్యింది. ఆ అనుభూతి సుఖంవల్ల వచ్చిందో, దుఃఖంవల్ల వచ్చిందో ఆమెకే తెలియడంలేదు.

"బాత్‌రూంకి వెళ్దాంపద బాగమ్మా" బేగ్‌తెరచి మెత్తని వాయిలుచీరొకటి తీసుకుంది మిధిల.

మండువాలో నడుస్తుండగా ఎదుటిగదిలోంచి 'బాగీ' అని పెద్దగా కేక వినిపించింది. మిధిల చెయ్యిపట్టుకొని బాగమ్మ ఆ గదిలోకి తీసుకెళ్లింది.

అక్కడ—మెత్తని ఫ్యూఫోంబెడ్‌లోకి ఇంచుమించు కూరుకుపోయి ఏదోనవల చదువుకుంటోందొక పదహారేళ్ల అమ్మాయి. ఆ అమ్మాయి దృష్టి నవలమీద ఉండడంతో వీళ్లని చూడకుండానే అడుగుల సవ్వడినిబట్టి "ఏయ్‌బాగీ! నీకెన్నిసార్లు చెప్పేను,! పిలవగానే రావాలని. ఈ ప్లేటులో ఇంకాస్త బూందీపోసి పట్రా" అంది. ఆ ప్లేటందుకుని పరుగెత్తినట్టే వెళ్లింది బాగమ్మ.

చెవిలో అమర్చుకున్న మినీరికార్డర్‌లోని మ్యూజిక్‌కి అనుగుణంగా కాబోలు ఆ అమ్మాయికాలు స్పీడుగా కదులుతోంది.

నవలతో బూందీ నంజుకుంటుంది కాబోలిఅమ్మాయి అనుకుంది మిధిల.

"సూడు మంజమ్మా! అత్తమ్మగారొచ్చేరు" బూందీప్లేటును మంచంమీద మంజులపక్కనే ఉంచుతూ అంది బాగమ్మ.

నవల మీదినుంచి ముఖం తిప్పకుండానే కళ్లు మాత్రం తిప్పిచూసింది మంజుల. ఆ కొన్నిక్షణాల్లోనూ ఆ అమ్మాయికళ్లు మిధిల కట్టుకున్న నలిగిన నేత చీరని, కట్టుకోబోతున్న వాయిలుచీరని, మెడలోని సన్నని నల్ల పూసల గొలుసునూ పరిశీలించేసాయి. ఇది తమతెగకు చెందిన కాల్తికాదని గ్రహించడానికా అమ్మాయికి ఒక్కక్షణం పట్టలేదు. వెంటనే దృష్టిని పుస్తకంమీదికి మళ్లించుకొంటూ "ఊఁ... సర్లేసర్లే! నిన్నలా మంజమ్మా అని పిలవ్వద్దని ఎన్నిసార్లు చెప్పేను?" అంది.

ఇంటికెవరైనా రాగానే ఎంతోమర్యాదగా పలకరించే తనపిల్లలు గుర్తుకొచ్చారు మిధిలకు.

'పిల్లల ప్రవర్తన తీర్చిదిద్దబడడానికి సంపద అడ్డొస్తుందా?...' అనుకుంది.

చప్పుళ్లు విన్పిస్తున్న పక్కగదిలోకి తీసుకెళ్లింది మిధిలను బాగమ్మ. అక్కడ పదమూడేళ్ల అమ్మాయి, పదేళ్ల అబ్బాయి కేరమ్సుఆటలో నిమగ్నమై ఉన్నారు. ఒక్కసారి తలెత్తిచూసి, తిరిగి వాళ్లఆటలో మునిగిపోయారు.



## 19 యేళ్లు సాగిన కత్తియుద్ధం

నెపోలియన్ సైన్యంలో ఇద్దరు ఆఫీసర్లు ఉండేవారు. వారు మేజర్ పియెర్‌డుపాట్, కేప్టెన్ ఫోర్నియర్ సర్లావీక్ అనేవారు. 1794 డిసెంబర్‌లో ఒకసారి స్ట్రాస్‌బరోలో ఓ బాల్‌డాన్స్ జరుగుతోంది. మేజర్ డుపాట్, మిల్లి డిలియెన్‌విల్ అనే యువతితో డాన్స్ చేస్తున్నాడు. ఆమె కేప్టెన్ సర్లావీక్ గురించి వ్యంగ్యంగా ఏదో వ్యాఖ్యానించింది. అది అతని చెవినపడింది. వెంటనే సర్లావీక్ పోట్లాటకి వచ్చాడు. మిల్లిని వెనకేసుకు వచ్చాడు డుపాట్. దాంతో ఇద్దరికీ కత్తి

యుద్ధం మొదలైంది. అయితే ఇద్దరూ సమాన ప్రతిభావంతులు కావడంతో అది 'డ్రా'గా ముగిసింది. కాని జయాపజయాలు తేల్చుకోవాలనే ఉద్దేశంతో ఇద్దరూ ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. దాని ప్రకారం తాడోపేడో తేలేవరకూ ఇద్దరూ ప్రతి రోజూ యుద్ధం చేయాలి.

ఫ్రెంచి సైన్యం యూరప్ ఖండం అంతటా ఈ చివరి నుంచి ఆ చివరకి వెళ్తుండేది. దానితోపాటే ఈ ఇద్దరూ వెళ్తుండేవారు. అయినా క్రమం తప్పకుండా రోజూ యుద్ధ చేస్తూనే ఉండేవారు. ఇలా 2100 సార్లు యుద్ధం చేసినా ఎవరూ నెగ్గలేదు. ఎవరూ ఓడిపోలేదు. ఇక చివరికి విసుగువచ్చి ఇద్దరూ తమ తగవు ముగిసిందని ప్రకటించారు. ఈ చివరి యుద్ధం అంటే 2100 వది 1813 లో పారిస్ సమీపంలోని నుయిలీలో ఛాటూడి ఓర్లియన్స్ అన్న పార్కులో జరిగింది. ఆ విధంగా ఈ ద్వంద్వయుద్ధం 19 యేళ్ళపాటు సాగిందన్నమాట।

—కె. ఆర్. కె. మోహన్

వలకరించబోయిన బాగమ్మను చేత్తోవారించి, బైటికి నడిచింది మిధిల.

"మంజమ్మ తర్వాతవేళ్లండి వదినమ్మగారికి" అంది బాగమ్మ.

'వేడినీళ్లకు గీజర్ వేయించినట్లున్నారు' అనుకుంది బాత్రూంలో అడుగు పెడుతూ మిధిల.

"ఒళ్లు రుద్దుతానమ్మా" అంది బాగమ్మ.

"వద్దు బాగమ్మా ఆ అలవాటు తప్పిపోయింది" అంది నవ్వుతూ మిధిల.

బాగమ్మ బాత్రూంతలుపు మూసి, మిధిలకు బాగా దగ్గరగావచ్చి "పోయేముందంతా నాన్నగారితో అన్నయ్యగారు గొడవలు పడేవారమ్మా!" అంది.

మిధిలకి మాట నమ్మబుద్ధికాలేదు. ఆమె ఎరికలో రామరాజు తండ్రికేనాడూ ఎదురుచెప్పి ఎరగడు. ఆయన ఎదుటపడడానికే భయపడుతూ ఉండేవాడు.

"ఎందుకని?" అడిగింది" సాలోచనగా.

"ఏదో... ఇంటిగురించిగాబోలు గొడవపడేవారమ్మా"

"ఏ ఇంటిగురించి?"

"ఈ ఇంటి గురించే"

"ఏమని?"

"అన్నయ్యగారేమో ఈ ఇంటిని పడగొట్టించేసి పెద్ద మేడ కట్టిద్దారని, నాన్నగారు అలాకుదరదు అని"

"అయ్యో, కోటలాంటి ఈ ఇంటిని పడగొట్టాలని ఎందుకనిపించింది? నాన్నగారికి ప్రాణం ఈ ఇల్లంటే."

"అదేకదమ్మా! ఆయనగారు పెళ్లికిముందు దగ్గిరుండి, ఎక్కడేదిఉండాలో అలాగ కట్టించుకున్నారంట. ఆరోజుల్లోనే ఎంత డబ్బయిందో లెక్కలేదని నాయనమ్మగారు అంటా ఉండేవారు. లచ్చిదేవిలాటి మీయమ్మగారు కొత్తపెళ్లికూతురై ఈఇంట్లో అడుగు పెట్టగానే ఇల్లు కలకల్లాడిపోయిందట. బాబయ్యగారికి అయమ్మంటే ఎంత పేనవో, అపోలికల్తోపుట్టిన మీరన్నా అయమ్మమెట్టిన ఈ ఇల్లన్నా అంతపేనం. ఆవిడ గేపకంకోసం ఈఇల్లు ఇలాగే దీపాలెలుగుతా ఉండాలి అనేవోరు."

వేడినీళ్లలో సరిపడా చన్నీళ్లుతోరిపి రెండుబకెట్లతో నీళ్లుంచి బైటికి నడిచింది బాగమ్మ.

అన్నగారు తననెందుకు పిలిపించాడో సమస్య విడనేలేదు మిధిలకు.

* * *

అలవాటు చొప్పున అయిదుగంటలకే మెలకువ వచ్చేసింది మిధిలకి. రాత్రికలల్లో మధురమైన బాల్యాన్ని మళ్లీ చవిచూసింది.

పట్టువరికిణీ కట్టుకుని, జడగంటలతో జడవేసుకుని, కాళ్లకు మువ్వలపట్టీలు, చెవులకు జూకాలు పెట్టుకుని, మెడలో ముత్యాలహారాలు అలంకరించుకున్న చారడేసి కాటుకకళ్ల అముద్దబంతి పువ్వులాంటి అమ్మాయిగా మారిపోయింది. అప్పుడుచేసిన బొమ్మల పెళ్లిళ్లు మళ్లీచేసింది, అన్నాలాటలు మళ్లీ ఆడింది.

నిద్రనుంచి మేల్కొని కళ్లువిప్పినా, ఆ కలల మాధుర్యం ఆమెను వీడలేదు.

బయటి చెట్లమీదినుంచి పక్షుల కిలకిలా రావాలు లోకాన్ని మేల్కొలిపే ప్రయత్నంలో ఉన్నాయి.

లేచి తూర్పుఇంటి డాబామీదికి నడిచింది. ఇక్కడే... ఈ పిట్టగోడ దగ్గరే... తండ్రితోనిలబడి, సూర్యోదయాన్ని చూస్తూఉండేది. కొబ్బరిచెట్ల ఆకుల మధ్యనుంచి తళతళామెరిసే కిరణాలు పొదిగించి హారం చేయించమని అడిగిందోసారి తండ్రిని. ఆయన పగలబడినవ్వేరు.

తనని ఎత్తుకుని ముద్దులుపెడుతూ "అలాగే చేయిస్తానమ్మా నువ్వు పెద్దయ్యాక, అత్తవారింటికి వెళ్లేటప్పుడు" అన్నారు. "ఛీ, నేనేం అత్తవారింటికి వెళ్లను. ఇక్కడే, మనింట్లోనే ఉంటాను" అంది తను.

మళ్లీ నవ్వేరాయన.

అప్పటి కొబ్బరి చెట్ల తలలు పైకెదిగి పోయాయి.

తూర్పు ఆకాశంలో చీకటిని చీల్చుకుని అరుణరేఖలు పొడగడుతున్నాయి.

ఆ అరుణరేఖల దగ్గరికి తను పలసవెళ్లింది. అక్కడ తనభర్త, పిల్లలు ఏంచేస్తున్నారో అందరికీ ఆశ్చర్యమే తన ఈప్రయాణం. ట్రెయిన్ కదలబోతూంటే, కిటికీదగ్గరకి వచ్చి "అమ్మా! పెళ్లికెళ్లక ఇన్నాళ్లకి నీపుట్టింటికి వెళ్తున్నావు. నీకు వుండాలనిపించినన్నాళ్లూ వుండిరా. మాకోసం బెంగపడకు" అంది వసుధ తనకిమాత్రమే వినిపించేలా.

దానికి తెలుసు తను తనపుట్టిన ఊరిని, ఇంటిని మనసులోనే మూతపెట్టి పదిలంగా దాచుకుందని.

వసుధ అలా ఆరిందాలా చెప్పడంచూసి తనకి నవ్వొచ్చింది. 'ఎంతలో ఎదిగిపోతారు పిల్లలు' అనుకుంది.

దూరంగా ఆకాశంలో మంకెనపూలు మాయమై మంచుకురిసిన మల్లెలు గుమ్మరించినట్టయింది.

ఆ వెలుగులో ఎడమవైపు గుట్టమీది వేణుగోపాలస్వామి ఆలయం తెల్లగా మెరిసిపోతోంది.

ఒక్కసారిగా వాలి రెక్కల్ని సవరించుకుంటూన్న పావురాలనందడికి ధ్వజస్తంభంమీది మువ్వలు దలగలలాడాయి.

దూరంగా చుట్టుముట్టిన తూర్పుకొండలవరుస ఆ స్వామిగుడికి ప్రాకారాల్లా ఉన్నాయి.

చేతులు జోడించింది మిధిల. కష్టసుఖాల్లాగే భక్తికూడా పరిసరాలప్రభావంతో మనిషిని ఆవరించే ఒక భావమేనని అన్పించిందామెకి.

కిందికి దిగివచ్చి, స్నానం ముగించుకొని తండ్రి పూజాగదివైపు నడిచింది.

ఇంట్లోగదులన్నీ ఆధునికతతో ఉట్టిపడడం చూసిందామె. కాని, ఈ పూజాగది తీరుచూస్తూఉంటే తండ్రి పోయినప్పటినుంచీ ఆ గదితలుపు తెరుస్తున్నట్టే లేదు.

మిధిల పూజాగదివైపు వెళ్లడంచూసి బాగమ్మ పరుగెత్తుకొచ్చింది—"ఒక్కనిమసం బైట నిలబడండమ్మా తుడిసి సుబ్రం చేసేత్తాను" అంటూ.

తండి తన కిష్టమైనరీతిలో అతిశ్రద్ధగా కట్టించుకున్న గది అది. నేలమీద, గోడలమీద పాలరాయి పరిచి ఉంటుంది.

బామ్మ పుట్టింటివారిచ్చిన వెండిఅంతా కరిగించి దేవుడి మందిరం పోత పోయించిందంట.

తండ్రి పూజాసమయంలో కప్పుకొనే పచ్చని పట్టు పంచె అక్కడే కొక్కానికి వేళ్లాడుతోంది. దాన్ని తీసి మడతపెట్టాలని విప్పింది. చిమ్మెటలు కొబోలు కొట్టేశాయి చాలావరకూ. శిధిలమైపోయిన ఆ వస్త్రంలో జరీ అంచుమాత్రం ఇంకా కొత్తగా మెరుస్తూనే ఉంది. చిన్న పయసులో తండ్రి పక్కనేకూర్చుని నిశ్శబ్దంగా చేతులు జోడించేది. తండ్రి ధ్యానంలో కళ్లుమూసుకుని కూర్చునేవాడు. పువ్వులతో అలంకరించిన మందిరంలో, వెలుగుతున్న దీపాలమధ్య, పంచెమీది జరీకి దీటుగా వేణుగోపాలుడి కళ్లు మెరుస్తూండడం విచిత్రంగా ఉండేది తనకి.

ఎండిపోయిన పూలమధ్యనుంచి ఆ వేణుగోపాలుడు నిశ్చలంగా తననే చూస్తున్నట్టు అనిపించింది మిధిలకి.

పువ్వులు తేవాలని తోటలోకి నడిచింది.

తోటంతా ఇంచుమించు పాడుపడిఉంది. చాలావరకు చెట్లు ఎండిపోయాయి. అక్కడక్కడ ఇంకా ఉన్నామంటూ నిలబడిన మొక్కలకు పువ్వులే లేవు.

ఆ ప్రదేశం అంతా ఆవులు, గేదెలు, నిలబెట్టి ఉన్నాయి. పాలేర్లు బకెట్లు ముందుపెట్టుకుని పాలు తీస్తున్నారు. తీసినవాళ్లు అక్కడున్న పెద్దపెద్ద కేన్లలో పాలు నింపుతున్నారు. ఆకేన్లమీద మిల్క్‌డిపో లేబిల్స్ అంటించిఉన్నాయి. అక్కడంతా ఒకటే సందడిగా ఉంది.

ఉత్తచేతుల్తోనే వెనక్కి వచ్చేసింది మిథిల.

పూజగదిలోంచి బైటికి వచ్చేనరికి అన్నగారి కుటుంబంలో ఇంకా ఎవరూ లేచినట్లులేదు.

"తఁవరికి టిపిను ఇచ్చెయ్యమంటారా అమ్మా?" అంది బాగమ్మ.

"వద్దులే, అన్నయ్యవాళ్లనీ లేవనీ" అంది మిథిల.

"ఆరికోనం ఆగితే మీకు సేనా ఆలీసెం అయిపోతా దమ్మా. మీర్రండి" అంటూ చెయ్యివట్టుకుని తీసుకెళ్లింది.

భోజనాలవహోల్లో వెండిపువ్వుల పీటల స్థానంలో ఇరవై మందికి నరివడే డెకొలామ్ డైనింగ్ టేబుల్ ఆక్రమించుకొనిఉంది.

మిథిలని ఒక కుర్చీలో కూర్చొబెట్టి బాగమ్మ టిఫిన్ తేవడానికి వంటింట్లోకెళ్లింది. అంతపెద్ద ఇంట్లో, అందరు మనుమలమధ్య, అంతులేని ఒంటరితనాన్ని ఫీలవుతోంది మిథిల.

ఇదే మరొకచోటైతే ఆమెనాభావం ఆవరించేదికాదు.

ఆడపిల్ల యుక్తవయస్సువరకు నర్వస్వంగా భావించిన పుట్టినింటినీ, తల్లిదండ్రుల్నీ తోబుట్టువుల్నీ వదిలి మరో అవరిచిత గృహానికి తరలివెళ్తుంది. భర్త ఇంట ఎంతప్రేమను చవిచూసినా, ఆమె హృదయంలో కొంత స్థానాన్ని తనపుట్టింటి వాళ్లకోనం విడిగా ఉంచుకుంటుంది. ఆ పుట్టింటి నుంచి ఆప్యాయతని, ఆదరణని కోరుకుంటుంది. అది లభించనినాడు ఆమె వడే వేదన వర్ణనాతీతం. దక్షనభలో నతీదేవి దహనం కావడానికి ఆవేదనే కారణం.

బాగమ్మ వెండిపళ్లెంలో టిపిను, వెండిగ్లాసులో తెచ్చిన పాలు ఆమెనోటికి రుచించలేదు.

చూస్తూఉంటే అన్నగారు తన వైభవాన్నంతా చూపడానికి తనను పిలిపించినట్లుంది.

వదిగంటలు కావస్తూండగా ఒక్కొక్కరే లేచివచ్చారు బైటికి. మిథిలను చూసి వలకరింపుగా నవ్వింది వదినగారు.

డైనింగ్ హాల్లోనే నాలుగుమూలలాఉన్న వాష్ బేసిన్స్ దగ్గరే ముఖాలు కడగటం పూర్తిచేశారు. ముఖం తుడుచుకుంటూవచ్చి కూర్చున్న ఒక్కొక్కరికి టిఫిన్, కాఫీ; లేదా పాలు తెచ్చిఇవ్వసాగింది బాగమ్మ.

"అవిడకి కూడా ఇవ్వు" అంది వదినగారు.

"వద్దొద్దు. ప్రొద్దుటే అయ్యింది"

"మరేం ఫర్వాలేదు, తీసుకో, ఈ ఇంట్లో ఎప్పుడూ ఎవరో ఒకరు రావడం, తిని వెళ్లడం మామూలే"

వెలవెలపోతూ చూసింది మిథిల. వదినగారామాట ఏఉద్దేశ్యంతో అన్నదోకాని మిథిల మనసుమాత్రం సెగతగిలిన పువ్వులా ముడుచుకుపోయింది. అంతలోనే తేరుకుని 'నా అంతట నేను రాలేదులే, వాళ్లు రమ్మంటేనే కదా వచ్చాను!' అని సర్దిచెప్పుకుంది.

"అన్నిసార్లు తినే అలవాటు లేదు" అంటూ దగ్గరగా ఉన్న ప్లేటును దూరంగా తోసింది.

"మీ ఆయన బడిపంతులనుకుంటాను కదూ?"

"ఆఁ... హెడ్మాస్టరు"

"అదెలాగ? అప్పట్లో బళ్లో మాస్టారని విన్నాను"

"తర్వాత పరీక్షలు పాసయ్యారు"

"జీతం ఎంతొస్తుంది?"

చెప్పింది మిథిల.

"మా ఇంట్లో పనివాళ్లందరికీ కలిపి ఇచ్చేజీతం మీ ఆయన జీతానికి మూడింతలు." చురుక్కున చూసింది మిథిల.

"పిల్లలెందరు?"

"ఇద్దరు"

"ఇద్దరూ ఆడవాళ్లేనట కదా?"

"ఆఁ..."

"అయ్యో పాపం!"

ఈ నంభాషణ మిథిలకి ఆశ్చర్యాన్ని కలిగించలేదు. ఈ మారుమూల పల్లె పట్నం కాని ఊళ్లో, ధనం అనే తెరమరుగున ఉండిపోయిన ఈవిడ ఇంతకన్నా నంస్కారవంతంగా మాట్లాడగలదని మిథిల అనుకోలేదు.

"ఏఁవిటి, మిథిలతో అప్పుడే కబుర్లు మొదలు పెట్టేశావ్" అంటూ వచ్చాడు మిథిల అన్నగారు.

మిథిల భర్త జీతం ఎంతో కళ్లు పెద్దవి చేసుకుని చెప్పిందావిడ తనభర్తకి.

"లేకపోతే నీలాగే అందరూ అదృష్టవంతులు కావద్దూ?" తన జోక్‌కి తనే పగలబడి నవ్వేడాయన.

మంజుల టిఫిన్‌తింటూ నవల చదువుకుంటోంది.

చిన్నపిల్లలిద్దరూ తండ్రితోపాటు నవ్వేరు.

"అన్నయ్యా! నన్ను పిలిపించిన పనేఁవిటో చెప్తే నేనింక బయలుదేరతాను"

"ఏంటంత తొందర? వెళ్లొచ్చులే"

"లేదులే, వెళ్లాలి"

"అన్నట్టు నువ్వేదో స్కూలు నడుపుతున్నావని విన్నాను"

"అవును, నేను ప్రైవేటుగా బి.ఇడి చేశాను"

"మహారాణిలా కాలుమీదకాలేసుకుని ఉండాల్సిన దానివి పొట్టకూటి కోనం పాట్లుపడుతున్నావా?"

"పొరపాటు. పొట్టకూటి కోనం కాదు, నాకొచ్చిన విద్యని నలుగురికీ పంచడం కోనం. నేను నడుపుతున్నది ఉచిత విద్యాలయం. ఒరిస్సాలో తెలుగు నేర్చుకోవాలనుకునేవాళ్లు నా దగ్గరకొస్తారు. తెలుగువాళ్ల పిల్లలు కూడా కొద్దిఫీజ్ కట్టి చదువుకుంటారు"

"అలాగా..."

అన్నగారు కాఫీతాగుతూ మౌనంగా ఉండిపోవడంచూస్తే ఆయనేదో ఆలోచిస్తున్నాడనిపించింది. విషయమేమిటో ఆమెకింకా బోధపడంలేదు.

కాఫీతాగడం ముగించి కప్పు టేబిల్‌మీద పెడుతూ "మిథిలా! నాన్నగారు చేసిన అనాలోచితమైనపనికి నిన్నింతదూరం రప్పించవలసి వచ్చింది" అన్నాడు నాందిగా.

"...."

"కారులో నువ్వొచ్చేటప్పుడు చూసేఉంటావు—అవతలి రోడ్డులో పెద్దబిల్డింగుని. మంత్రిగారి అల్లుడు కట్టించేడు దాన్ని"

"ఊఁహు..."

"ఈ ఊళ్లో డబ్బులోకాని, వైభవంలోకాని నన్ను మించిన వాడెవడూ ఉండడానికి వీల్లేదు"


అన్నగారి మండుతున్న కళ్లలోకి విచిత్రంగా చూసింది మిథిల.

"నేను అంతకుమించిన బిల్డింగ్ కట్టాలనుకుంటున్నాను. త్వరలోనే రైల్స్ ఫేక్టరీలు పెరిగి ఇండస్ట్రియల్‌గా ఈ ఊరు డెవలప్ కాబోతోంది. అప్పటికి మన బిల్డింగును మించిన బిల్డింగ్ ఈ ఊళ్లో ఇంకెవరికీ ఉండకూడదు" కొంచెం ఆగి సాలోచనగా మిథిల కళ్లల్లోకి చూశాడు. "దానికి మన ఈచోటును మించిన మరోచోటులేదు. ఈ పాతఇంటిని పడగొట్టి ఆ కొత్త బిల్డింగ్ కట్టాలనుకొంటున్నాను"

ఈ ఇంటిని పడగొట్టడం అనేమాట ఆశనిపాతంలా తగిలింది మిథిలకి. కనీనం తండ్రిగుర్తుగా చూసుకోడానికి ఈ ఇల్లుకూడా ఉండదన్నమాట ఇక! తన మధురమైన బాల్యస్మృతుల్ని అన్నగారు తనచేతులతో చెరిపేయబోతున్నట్టు ఫీలయ్యింది మిథిల. కళ్లల్లో రెండు నీటిచుక్కలు నిలిచాయి. తలవంచుకుని ఎవరూ చూడకుండా తుడిచేసుకుంది వాటిని.

డ్రైవరొచ్చి చెప్పాడు "బాబుగారూ! లాయరుగారొచ్చేరు"

"వచ్చేసేడా?"




ఒక స్త్రీ పురుషుడిగా చెలామణీ అవుతూ సైన్యంలో జేరి అందులోనూ బ్రిటిష్ సైన్యంలో 52 సంవత్సరాలపాటు ఎవరూ గుర్తించకుండా నెట్టుకు వచ్చిందంటే నమ్మడం సాధ్యమా? అసాధ్యమనిపించే సాధ్యాలు చరిత్రలో ఎన్నో ఉన్నాయి. వాటిలో డాక్టర్ జేమ్స్‌బారీ ఉదంతం ఒకటి. ఈమె స్కాట్లండ్‌లోని ఎడిన్‌బరోలో 1795–1865 మధ్యకాలంలో జీవించింది. ఆమె తాతగారు ఒక స్కాటిష్ ఎరల్. జీవితంలో ఆమె ప్రేమ విఫలం అయింది. దాంతో వివాహం అంటే వెగటుపుట్టి 1813లో

"ఆఁ బైట హాల్లో ఉన్నారు"

"అక్కడెందుకు, ఇక్కడికి తీసుకురా, బాగమ్మా! లాయరుకి టిఫిన్ వ్రట్టా"

నల్లకోటు తొడుక్కున్న లాయర్ జోగారావు నవ్వుతూ వచ్చి రామరాజు పక్కనే కుర్చీలో కూర్చున్నాడు.

"ఏఁవోయ్ లాయరూ! మీ అమ్మాయి పెళ్లి పను లెంతవరకూ వచ్చేయి?"

"ఆ... ఏదో అవుతున్నాయిలే. ఎంతైనా, నీఅంత గొప్పవాణ్ణి కాదుకదా, పన్లు పరుగులెత్తటానికి"

"ఇదేంటోయ్, కొత్తగా వింటున్నాను, పన్లు పరుగులెడతాయా?"

"ఆఁ. పెట్టవూమరి... మందీమార్బలం, అంతకన్నా ముఖ్యంగా లక్ష్మీదేవిని ఇంట్లో కట్టేసుకున్నావు"

"ఓరినీ అసాధ్యం కూలా" అంటూ విరగబడి నవ్వేడు రామరాజు. మిథిలకు ఆ కొత్తవ్యక్తి ఎదుట అలా కూర్చోవాలంటే ఇబ్బందిగాఉంది.

అందుకే లేచి లోపలికి వెళ్లబోయింది.

"ఆఁ... ఆఁ...ఆగు మిథిలా! నీతో మాట్లాడాలనే ఈయన్ని పిలిపించేను, చెప్పవోయ్ జోగూ" అన్నాడు రామరాజు.

"ఈవిడేనా నీ చెల్లెలు మిథిల?"

"ఆఁ..."

"ఏం, నువ్వేం చెప్పలేదా?"

"లేదులే. ఎంతైనా నువ్వు లాయర్వి కదా! పని సానుకూలం చెయ్యడంలో సిద్ధహస్తుడివి" అంటూ లేచి వెళ్లాడు. ఆ వెనక ఆయన భార్యా పిల్లలూ వెళ్లారు.

బాగమ్మ తన ముందుంచిన ప్లేటులోని పూరీముక్కని తుంచి బుగ్గన పెట్టుకుంటూ "మిథిలగారూ! డొంక తిరుగుడేం లేకుండా సూటిగా చెప్తున్నాను వినండి. ఈ ఇంటిని మీ తండ్రి రాఘవరాజుగారు పోయేముందు మీ పేర్న వ్రాసేశారు. మిగతా స్థిరచరాస్థులు—పొలాలు, తోటలు డబ్బూదస్కం అన్నీ మీ అన్నగారికి వ్రాసేరు. ఈ ఇంటిని మాత్రం దీన్లో ఉన్న ఫర్నిచరుతోసహా చెక్కుచెదరకుండా మీకు అప్పగించమని వ్రాసి రిజిస్టరు చేయించేరు"

ఆశ్చర్యంతో కళ్లు పెద్దవిచేసుకుని నోటమాటలేనట్టు నిర్ఘాంతపోయి వింటున్న మిథిల ముఖకవళికల్ని ఒక్కక్షణం నిశితంగా పరిశీలించాడాయన.

"అవును, మీరు నమ్మలేరు. అందుకే, ఎలాగూ అనుకున్నది కాదు కాబట్టి, ఈ ఇంటిని వదులుకోవడం మీకు పెద్ద సమస్యకాదు. ఎక్కడో ఒరిస్సాలో స్థిరపడిపోయిన మీరు కేవలం ఈ ఇంటి కోసం ఇంతదూరం రాలేదు కదా! రావడానికి మీ మనసూ ఒప్పుకోదు. ఇప్పుడేదో అన్నగారు అర్జంటుగా రమ్మన్నాడని ఆలోచించకుండా వచ్చేసేరేకాని, కాస్త మనసులోతుల్లోకి వెళ్లి చూసుకోండి. ఆనాడు మీభర్తనూ, మిమ్మల్నీ అంతగా అవమానించి బైటికి నెట్టేసిన ఈ ఇంట్లో మీరు కాలుమోపగలిగే వారేనా? అంతగా అవమానించిన ముసలాయన ఈ పాతఇంటిని మాత్రం మీకిచ్చేడంటే మీరా అవమానాన్ని పదేపదే తలుచుకుని బాధపడాలనే..."

తండ్రి మీద ఆ అపరిచిత వ్యక్తి చేస్తున్న అభియోగాన్ని వినలేకపోయింది మిథిల.

"ఆగండి, మా నాన్నగారలాంటివారు కారు" అంది అప్రయత్నంగా గొంతు పెద్దదిగాచేసి.

"అవునమ్మా, మీ తండ్రిగారంటే మీకు చాలా అభిమానం అని విన్నాను. అందుకే, నేను చెప్పేది నమ్మలేరు మీరు. సరే! కూతుర్ని అంతగా అభిమానించేవాడైతే ఆస్థంతా కొడుక్కి రాసుకున్నాడెందుకంటారు?"

"అదంతా ఆయనిష్టం. ప్లీజ్! మా నాన్నగారి గురించి చెడుగా మాట్లాడకండి"

"ఓకె.ఓకె. ఇక విషయానికొద్దాం. మీ అన్నగారు ఆర్థికంగా బాగా ఎదిగేడు, చూసేరుకదా! ఆహాహ! మీ నాన్నగారి హయాంలో ఇంతఆస్థి లేదనికాదు. ఈయన మంత్రులతో వాళ్లతో పరిచయాలు పెంచుకుని మంచి పేరు తెచ్చుకున్నాడు. ఇవాళ రామరాజంటే హైద్రాబాదులో రాజకీయనాయకులందరికీ తెలుసు. మరి అంత ఎదిగిపోయిన వ్యక్తికి అంత ఎదుగుదలని చూపించే ఇల్లుండాలి కదా!"

"..."

"ఉండాలి, తప్పదు. అందుకే ఈఇల్లు మీరు మీ అన్నగారికిచ్చేస్తే దీన్ని పడగొట్టి, ఆకాశాన్నంటే అధునాతన భవనం కట్టించాలని ఆయనగారి ఆశ. చూడండి, మీరు మళ్లీ వచ్చేసరికి ఇక్కడెంత చక్కటి భవనం ఉంటుందో! లిఫ్టులో పైకి రావాల్సిందే"

"మనిషి ఉండడానికంత ఇల్లు అవసరం అంటారా?"

"అంటే... అసలు విషయం ఇంకోటుంది. ఇల్లంటే ఇల్లుకాదు. ఈ ఏరియా పారిశ్రామికంగా పైకి రాబోతోంది. చుట్టుపట్ల కడుతున్న ఫేక్టరీలన్నీ తయారయ్యేనరికి ఇక్కడొక పెద్దలాడ్జి అవసరం అవుతుంది. అందుకే రామరాజు ముందుచూపుతో ఆ పనికి పూనుకున్నాడు."

"లాడ్జినా? ఈ దేవాలయాన్ని పడగొట్టి లాడ్జి కట్టిస్తారా?"

ఎగతాళిగా నవ్వేడాయన.

"మీ భావంలో ఇది దేవాలయం అయితే నాకభ్యంతరం లేదు. కాని, నిజంగా దేవాలయాల్నే పడగొట్టి లాడ్జిలు కట్టేరోజులివి. మీరు సెంటిమెంటల్ ఫీలింగ్ విడిచిపెట్టండి. మీకిద్దరు ఆడపిల్లలున్నారని విన్నాను. వాళ్ల పెళ్లిళ్లూ అవీ జరగాలికదా, అదంతా మీ అన్నగారికి వదిలెయ్యండి. లేదా, ఈరోజే ఓ యాభైవేలిస్తాడు పట్టుకెళ్లిపోండి"

"..."

"తొందరేంలేదు, ఆలోచించుకోండి. కాని, వెళ్లేలోగా సంతకాలు మాత్రం చేసివెళ్లండి." పాతవి, కొత్తవి డాక్యుమెంట్సు అందించాడాయన. తను చెప్పదలచుకున్నది పూర్తిగా చెప్పేశాననే తృప్తి తొణికిసలాడుతోందాయన ముఖంలో.

తాపీగా కుర్చీలోంచి లేచి నిలబడింది మిథిల.

"మరోమాట, రామరాజు తలుచుకున్న పనిని కాకుండా వదిలెయ్యడు. నయాన్నోభయాన్నో సాధించి తీరతాడు. మీ మేలుకోరి చెప్తున్నాను"

ప్రశాంతమైన హృదయంతో తండ్రిగదిలోకి నడిచింది మిథిల. ఫోటోలోని తండ్రికళ్లు తననే జాలిగా చూస్తున్నట్లున్నాయి. చేతులెత్తి నమస్కరించి, ఎయిర్ బేగ్ తీసుకుని గదిలోంచి మండువాలోకొచ్చింది.

అంతవరకూ లాయరుగారితో నవ్వుతూ మాట్లాడుతున్న అన్నగారి కుటుంబ సభ్యులు ఒక్కసారిగా వెనక్కితిరిగి చూశారు.

నిశ్శబ్దం రాజ్యమేలుతున్న ఆ హాల్లో దృఢంగా నిలబడి, స్థిరమైనగొంతుతో అంది మిథిల "వెళ్లొస్తాను" అని. నవ్వుతున్న రామరాజు ముఖంలో ఒక్కసారిగా మార్పొచ్చింది. "అదేఁవిటి, ఇంతవరకూ చెప్పిన విషయం ఏంచేశావ్?"

"అన్నయ్యా! నా కూతుళ్ల పెళ్లిళ్లు నువ్వు చేయిస్తావు, లేదా యాభైవేలిస్తావు అన్నారు లాయరుగారు..."

"చాలదా? మరోపదివేలు.."

"ఆగు... అన్నిటినీ డబ్బుతో కొనలేవు. వాళ్లపెళ్లికి నిన్ను చెయ్యిచాచి అర్థించే అవసరం మాకులేదు. ఎందుకంటే నా పెద్దకూతురు మరో రెండేళ్లలో డాక్టరుగా ఇదే ఇంట్లో ప్రాక్టీసు పెట్టబోతోంది.. నా చిన్నకూతురు ఇంజనీరింగు రెండోసంవత్సరం చదువుతోంది. ఈ ఏలేరు ప్రాజెక్టు వర్కు దానిచేతులమీదగానే నడవబోతోందేమో. ఎవరు చూడొచ్చేరు! వస్తాను మరి!"

అందరూ నిశ్చేష్టులై చూస్తూఉండగా, ధైర్యంగా తలెత్తుకుని సింహద్వారం దాటింది మిథిల.

గుట్టమీది వేణుగోపాలస్వామి ఆలయంలో గంటలు గణగణ మ్రోగాయి జేగంటల్లా. □

పురుషవేషంలో పురుషనామంతో సైన్యంలో జేరింది. మిలిటరీలో ఎన్నో ఉన్నత స్థానాలను అంచెలంచెలుగా అందుకుంటూ చివరికి ఆర్మీ మెడికల్‌కోర్‌లో జనరల్ స్థానాన్ని పొందగలిగింది. జీవితంలో ఎదురైన నిరాశ నిస్పృహల మూలంగానూ ఏమో ఆమె తలబిరుసుగా ఉంటూ అందరితో తగాదాలు పడుతుండేదట. అయితేనేం....ఆమె అద్భుతంగా వైద్యం చేసేది.

ఆమె 1865 లో లండన్‌లో మరణించింది. అప్పుడు బయటపడింది అసలు రహస్యం. డాక్టర్ జేమ్స్‌బారీ అప్పటి వరకూ అందరూ అనుకున్నట్లు పురుష పుంగవుడు కాదనీ, నూటికి నూరుపాళ్ళ పడతి అనీ! విశేషమేమిటంటే ఆమెతో పాటు ఏభై సంవత్సరాలు అతి సన్నిహితంగా వున్న నౌకరుకి కూడా 'ఆయన' పట్ల అనుమానం రాలేదు. ఇవన్నీ సరే. మిలటరీలో జేరదమంటే అంగాంగ పరీక్షలు, పలురకాల శిక్షణలూ ఉంటాయి. అన్ని సందర్భాలలోను, అందరి కళ్లల్లోనూ కారంకొట్టి అంతకాలం ఆమె ఎలా తప్పించుకుని రాగలిగిందో ఎవరికీ అర్థం కాలేదు!

—కె. ఆర్. కె. మోహన్